

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 5, మార్చి 2025 | పేజీలు: 04

# ఒప్పించాడు.. మెప్పించాడు

వనపర్తి అభివృద్ధికి రూ.721 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు

- ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి ఈ స్థాయి నిధులతో ఇదే తొలిసారి
- సీఎం సభ సక్సెస్ కావడంతో ఉత్సాహంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి
- మరో వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు






వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్-(జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):

వనపర్తి నియోజకవర్గానికి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన మేఘారెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఒప్పించి.. మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికి 721 కోట్ల నిధులతో ఈ నెల 2న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయించి చరిత్ర పుటల్లో ఎక్కారు. రాష్ట్రం లోని వివిధ మిగతా 2లో..

## ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ



- గంటకు 800 టన్నుల మట్టి బయటికి చేరవేత
- ఢిల్లీ నుండి నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం
- ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలు వేగవంతం



అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-మార్చి 4:

మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో దోమలపెంట ఎస్ఎల్‌బిసి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌పై సమీక్ష సమావేశాన్ని డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ మిగతా 2లో..

## కంటికి రెప్పలా కాపాడుకుంటా..

- హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి

2లో..



# ఒప్పించాడు.. మెప్పించాడు!

(మొదటిపేజీ తరువాయి..)

శాఖల మంత్రులు, అనుభవజ్ఞులైన సీని యర్ ఎమ్మెల్యేల స్థాయి కలిగిన నాయకులు వారికి ఉండే అనుభవం క్యాబినెట్ హెూదాతో ఆ నియోజకవర్గాలకు అత్యధిక నిధులు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేకు ఇంత పెద్ద స్థాయిలో నిధులు మంజూరు చేయడం గత ఏడు దశాబ్దాల్లో ఎక్కడో అరకొరగా తప్పితే పెద్దగా నిధులు మంజూరు చేయించిన దాఖలాలు లేవు. అలాంటిది ఎమ్మెల్యే మేఘారెడ్డి పక్క నియోజకవర్గమైన కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇలా బడా నాయకులతో ఎన్నికల ముందు నుంచి, ఎన్నికల తర్వాత కూడా సన్నిహిత సత్సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ సత్సంబంధాలతో పాటుగా రాష్ట్ర మంత్రిగా ఉన్న వ్యక్తిపై ఎంపీపీ స్థాయి నుంచి వచ్చిన మేఘారెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం అరుదైన సంఘటనగా మారింది. ఇప్పటికే రెండు మూడు మార్లు వనపర్తికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నాడని ఎమ్మెల్యే చెబుతూ వస్తున్నప్పటికీ అనివార్య కారణాలవల్ల ఆ పర్యటన రద్దయింది. దీంతో మేఘారెడ్డి పిలిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులకు వస్తాడా.? ఏ అభివృద్ధి పనుల పైన మేఘారెడ్డి దృష్టి పెట్టాడు.. 50 కోట్లో, 100 కోట్లో తెస్తే మహా ఎక్కువనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే రాష్ట్ర మంత్రుల నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు అందరినీ ఒప్పించి మెప్పించి ఏకంగా ఇప్పటివరకు ఒకే రోజులో వనపర్తి చరిత్రలో 721 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సంఘటనలు లేవు. ఈ స్థాయిలో ఎమ్మెల్యే మేఘారెడ్డి నిధుల కేటాయింపులో చూపిన చొరవ కార్య రూపంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలోనే తేటతెల్లమయింది. మేఘారెడ్డి పనితీరును గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్ర నాయకులు వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డే ప్రధానమనే సంకేతాన్ని ఈనెల 2వ తేదీన వనపర్తి బహిరంగ సభ వేదికగా సంకేతం ఇవ్వడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి రెట్టించిన ఉత్సాహంలో ఉన్నారు.

**మరో వెయ్యి కోట్లకు ప్రతిపాదనలు**

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గతంలో పాలించిన నాయకుల కంటే 20, 30 శాతం అధికంగా అభివృద్ధి చేయాలనే భావనలో ఉన్నారు. దీనికి అనుగుణంగా తన నేతృత్వంలో వనపర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా మరో 1000 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు రాబట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను రూపొందించడంతో అధికార యంత్రాంగానికి సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మరో వెయ్యి కోట్ల నిధులతో ప్రస్తుతం ప్రారంభించిన నిధులతో రానున్న ఏడాది కాలంలో వనపర్తి నియోజకవర్గ అభివృద్ధిలో మేఘా రెడ్డి మార్క్ కనిపించేలా ఎమ్మెల్యే పావులు కదుపుతున్నారు. మరో 1000 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసేలా మేఘారెడ్డి ఇప్పటికే తన కసరత్తును వేగవంతం చేసినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి విలేకరుల సమావేశం వేదికగా ప్రకటించారు.

# కంటికి రెప్పలా కాపాడుకుంటా..

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 4:

కాంగ్రెస్ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. కొడకండ్ల ఏఎంసీ డైరెక్టర్ కుందూరు మదన్మోహన్ రెడ్డి తల్లి నిర్మలమ్మ వయోభారంతో ఇటీవల మృతి చెందారు. స్వగ్రామం మండలంలోని పోచంపల్లిలో మదన్మోహన్ రెడ్డి నివాసంలో వారి కుటుంబ సభ్యులను ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమి టీ సభ్యులు బానోతు గోపాల్ నాయక్, దుం పల కుమారస్వామి, వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఒరిగంటి సతీష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ జాను, యూత్ అధ్యక్షుడు బీసు హరికృష్ణ, బానోత్ సోమ న్న, సోషల్ మీడియా రాంచరణ్ తదితరులు ఉన్నారు.



# నిరుపేదల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

- గ్రామ కోఆర్డినేటర్లు పేదల బాగుకు నిరంతరం శ్రమించాలి
- ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్


తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 4:

పేద, నిరుపేదలు సామాజిక, ఆర్థిక అక్షరాస్యత సాధించేంతవరకు గ్రామ కో ఆర్డినేటర్లు ప్రతి ఒక్కరూ నిరంతరం తోడ్పాటు అందించాలని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ పిలుపునిచ్చారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలోని లయన్స్ క్లబ్ లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ మండల కో ఆర్డినేటర్ లు మరియు విలేజ్ కో ఆర్డినేటర్లకు వివిధ సేవా కార్యక్రమాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆయన కుమార్తె రీనా లతో కలిసి పాల్గొని వారు మాట్లాడుతూ పేద,నిరుపేద, మధ్యతరగతి కుటుంబంలో ఆర్థిక అక్షరాస్యత, మెడికల్ క్యాంపులు, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలు, దేశ,విదేశాల్లో ఉన్నత చదువులకు, మెరిట్ స్కాలర్ షిప్ లు తదితర సేవా కార్యక్రమాలను అందించుటకు గ్రామాల్లో గ్రామ కోఆర్డినేటర్లు శక్తి వంచన లేకుండా పనిచేయాలని దిశ దశ నిర్దేశించారు. అనంతరం తనకుమార్తె రీనాను ప్రగతి సేవా సమితి వారసురాలిగా ప్రకటించారు. ఈసందర్భంగా రీనా మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి కార్యక్రమాలను ప్రజల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక బద్దంగా పట్టణ,మారుమూల ప్రాంతాలవారికి కూడా సేవా కార్యక్రమాలు అందేవిధంగా, ప్రగతి సేవా సమితి అధికారులు, సిబ్బందిని కలుపుకొని కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ బనాల పరశు రాములు, తొర్రూరు క్లస్టర్ కో-ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, వివిధ మండలాల కో ఆర్డినేటర్ లు జినక సువార్త, ఉపేందర్, కొమ్మాలు, బర్పటి రాధ, చెడుపాక నరేష్,శివ, సుష్మిత, గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో కన్వేయర్

# బెల్ట్ పునరుద్ధరణ

(మొదటిపేజీ తరువాయి..)



సెక్రటరీ అరవింద్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించారు. ఈ సమావేశంలో టన్నెల్ ఇన్ లెట్ ఆఫీస్ వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న బృందాల అధికారులతో జరిగిన సమీక్షలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు (ఎస్ఎల్బీసీ) సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ డిజిపి నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.

టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ పురోగతి, ఎదురవుతున్న సవాళ్లు, మైనింగ్, ఫైర్ సర్వీసెస్ బృందాల కృషి, ర్యాట్ మైనింగ్ ప్రత్యేకతలు, ప్లాస్మా కట్టర్స్ వినియోగం వంటి అంశాలపై సమీక్ష జరిగింది. రెస్క్యూ చర్యలను వేగవంతం చేయడం, బృందాల మధ్య సమన్వయం పెంచడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కన్వేయర్ బెల్ట్ ను పునరుద్ధరించిన కారణంగా గంటకు 800 టన్నుల మట్టిని బయటకు తీసుకురాగలమని అధికారులు వెల్లడించారు. టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రౌండ్ పేనిట్రేటింగ్ రాడార్ ద్వారా గుర్తించిన ప్రదేశాల్లో తవ్వకాలు జరుగుతున్నాయని, కన్వేయర్ బెల్ట్ సిద్ధంగా ఉండటంతో వీలైనంత త్వరగా మట్టిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. రెండు ఎస్కలేటర్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగాలను గ్యాస్ కట్టర్ ద్వారా తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకురానున్నట్లు తెలిపారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారుతున్న నీటిని ఎప్పటికప్పుడు పంపుల ద్వారా బయటకు పంపిస్తున్నట్లు వివరించారు. సహాయక బృందాలకు అవసరమైన ఆహారం, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు తెలియజేశారు.





# విద్యుత్ లైన్‌మెన్ల సేవలు ప్రశంసనీయం

- ఏఈ రమేష్ బాబు

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-మార్చి 4:

అత్యవసర సమయంలో సైతం విద్యుత్ లైన్ మెన్లు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ఏఈ రమేష్ బాబు అన్నారు. వడ్డెకొత్తపల్లి లోని సబ్ స్టేషన్ లో మంగళవారం జాతీయ లైన్ మెన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రత పై అవగాహన కల్పించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతి వైపరీత్యాల సమయంలో లైన్‌మెన్‌లు అందించే సేవలు అమోఘమన్నారు. విద్యుత్‌శాఖలో లైన్‌మెన్‌లు పునాదివంటివారన్నారు. జాతీయ లైన్ మెన్‌ల దినోత్సవం రోజున వారిని సముచితంగా గౌరవించడం మంచి సంప్రదాయమన్నారు. ఈ మేరకు విద్యుత్‌శాఖలో ఉత్తమ సేవలందించిన లైన్‌మెన్‌లను ఘనంగా సత్కరించారు. అనంతరం లైన్ మెన్ లకు టూల్ కిట్ లు అందజేశారు. కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ నిహాల్, లైన్ ఇన్స్పెక్టర్ మనోహర్, ఏఎల్ఎంలు రవి కుమార్, వీరన్న, పవన్ కళ్యాణ్, సిబ్బంది హరీష్, లింగమల్లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీసీ జెండా ఎగరేద్దాం

**-జనరల్ సీట్లలో బీసీ అభ్యర్థులను బరిలో దించుతాం.**
**-బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.**




వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ జెండా ఎగరేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు.

మంగళవారం భూత్పూర్ మండలం, అన్నాసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించేందుకు ముఖ్యమంత్రి గారు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని జనరల్ సీట్లలో బీసీ అభ్యర్థులను బరిలో దించుతామని, బీసీ పొలిటికల్ జెఎసి తరఫున వారికి సహాయ సహకారాలు అందించడంతో పాటు వారిని గెలిపించుకునే బాధ్యత కూడా మేమే తీసుకుంటామన్నారు. బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, ఖచ్చితంగా గెలిచేలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఫాలో కావాలని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీల మధ్య చిచ్చు పెట్టేందుకు కొందరు అగ్రకుల నాయకులు కుట్రలు చేస్తుంటారని, వీటిపై అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని, వాటిని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలు ఏకమై బీసీ అభ్యర్థులు గెలిచేందుకు బీసీ కులాల ఐక్యం కావాలని కోరారు. ప్రజల కోసం పనిచేసే వారిని ప్రజలే గెలిపిస్తారని, ప్రజల సమస్యలపై స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, మండల అధ్యక్షుడు కరెంట్ నరసింహ, మూసాపేట మండల అధ్యక్షుడు తిరుపతయ్య గౌడ్, వనపర్తి జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, వనపర్తి పట్టణ అధ్యక్షులు దేవర శివ,వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.

## SBI బ్రాంచ్ మేనేజర్ శ్రీ నాగేందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి) మార్చి 4



సదాశివపేట్ సిద్ధాపూర్ లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సదాశివపేట SBI బ్రాంచ్ మేనేజర్ శ్రీ నాగేందర్ గారి చేత కంప్యూటర్ ల్యాబ్ ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో %బాదీ×% వారు మా పాఠశాలకు కంప్యూటర్లను అందించడము చాలా హర్షించదగ్గ విషయమని, అందుకు సహకరించిన మేనేజర్ గారికి మా పాఠశాల విద్యార్థినీ,విద్యార్థుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సదాశివపేట SBI బ్రాంచి మేనేజర్ నాగేందర్ గారు మాట్లాడుతూ నేడు ప్రపంచంలోని ప్రతి రంగంలో కంప్యూటర్లు ప్రత్యేక పాత్రను పోషిస్తున్నాయని, ప్రతి విద్యార్థి కంప్యూటర్ లోని మెలుకువలను నేర్చుకొని తమ ఉజ్వల భవిష్యత్తుని నిర్మించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా %బాదీ×% బ్యాంకులో విద్యార్థులకు మాత్రమే కల్పించే " పెహలీ కదమ్ " మరియు " పెహలీ ఉడాన్ " పథకాల గురించి వివరించి ప్రతి విద్యార్థి సేవింగ్ అకౌంట్ ని కలిగి ఉండాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. కృష్ణయ్య గారు, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు



## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హనుమకొండ నేటి ఫోకస్ న్యూస్
మార్చ్ 04



ప్రశాంత్ నగర్ లోని సహృదయ వృద్ధాశ్రమం నందు వృద్ధులతో కలిసి ఘనం గా పుట్టినరోజు వేడుకలను జరుపుకున్న వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు. మంగళవారం ప్రశాంత్ నగర్ లోని పుట్టినరోజు వేడుకల్లో వారు వృద్ధులకు అన్నం వడ్డించి పండ్లు పంపిణీ చేసి వృద్ధాప్యంలో ఉన్న వృద్ధుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం తల్లిదండ్రుల మధ్యలో చేసుకున్నట్లు ఉందని సంతోషపరిచారు .తన తల్లిదండ్రులు ఉన్నప్పుడు ఏరకంగా అయితే ప్రతి సంవత్సరం వారి మధ్యలో పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం ఎలాగైతే అనిపించిందో ఈరోజు వారు లేని లోటును ఈ వృద్ధాశ్రమం లో పుట్టినరోజు చేసుకోవడం నా తల్లిదండ్రులు ఉనట్లుగా వారి మధ్యలో చేసుకున్నట్లు అనుభూతి ఏర్పడినట్లు సంతోషం వ్యక్తం చేస్తూ తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని నిర్వాహకులకు తెలియజేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు వేడుక లు జరుపుకుంటున్న వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఎమ్మెల్యే నాగరాజు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చిట్యాల గ్రామాన్ని విలీనం కాకుండా కాపాడండి

**-ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామస్తుల విజ్ఞాపన**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:
వనపర్తికి కూతవేటు దూరంలో ఉన్న చిట్యాల గ్రామాన్ని మునిసిపాలిటీలో విలీనం కాకుండా కాపాడాలని గ్రామస్తులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రఘుపతిరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. అధికారులతో గ్రామసభ ఏర్పాటు చేయించి అందరి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటామని ఎమ్మెల్యే మెగా రెడ్డి వారికి నచ్చజెప్పి పంపారు.

## విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి మండలం మున్నూరు గ్రామానికి చెందిన ఓమేశ్ కోనేటిలో పడి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మేఘారెడ్డి మంగళవారం పరామర్శించి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. కల్వకుర్తి మండలం జయప్రకాష్ నగర్ తండా ఎస్సీ గురుకులంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓమేష్ ఫిబ్రవరి 26న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వెల్దాం మండలంలో గల అంబా రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు వెళ్లి కోనేటిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని ఓదార్చి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో సత్యశీల రెడ్డి సత్యం ధీర మల్లు రాజు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు భద్రత కట్టుదిట్టం

**-పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూయాలి : జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు భద్రత కట్టుదిట్టం చేసినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 25 వరకు జరగనున్న పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో మూసి ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ 2023 (144) సిఆర్పిసి చట్టం అమలులో ఉంటుందని సూచించారు. పరీక్షా కేంద్రాలకు 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడవద్దని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మార్చి 5 ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం





జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ తో కలిసి సెంటర్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి



సైదులు మార్చి 04

నేటి నుంచి (అనగా) మార్చి 5, ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ మంగళవారం అన్నారు, జిల్లాలో (20) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఇంటర్మీడియట్, ఒకేషనల్ కలిపి (9317) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, చీఫ్ సుపరింటెంట్స్ (20)మంది, డిపార్మెంట్ అధికారులు (20) మంది తదితర సిబ్బందితో కలిసి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనీ సిద్ధంగా ఉన్నామని చెప్పారు,జిల్లాలో నీట్ పరీక్షల నిర్వహణ కోసం పట్టణంలోని మోడల్ స్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ స్కూల్, లను పరిశీలించారు, క్లాస్ రూమ్ము, పరిసరాలను కాంపౌండ్ వాల్, టాయిలెట్స్, ల్యాబ్, తదితర గదులను తనిఖీ చేశారు పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించారు, కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ (రెవిన్యూ) కే.వీరబ్రహ్మచారి, మహబూబాబాద్ ఆర్డిఓ కె.కృష్ణవేణి, డిప్యూటీ సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ తిరుపతిరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి, సంబంధిత విభాగాల సిబ్బంది అందరూ ఉన్నారు.



# చిన్నారికి నేతల ఆశిస్సులు

**-జన్మదిన వేడుకల్లో మార్కెట్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ.**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

మండల పరిధిలోని మోజర్ల గ్రామానికి చెందిన నిఖిల రాణి, నిఖిల తిరుపతయ్య ల ఏకైక కుమార్తె నిఖిల కావ్య శ్రీ పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలకు వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ డాక్టర్ రఘు ప్రసాద్ లు హాజరై చిన్నారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కార్యక్రమంలో వడ్డే కృష్ణయ్య (టీచర్) మాల వెంకటయ్య, నరసింహ గౌడ్, గట్టు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్, పెన్నులను పంపిణీ





కేసముద్రం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 04

కేసముద్రం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్నులు కిసాన్ పరివార్ సీఈవో డాక్టర్ వివేక్ సహకారంతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలకు ఎదగాలని పరీక్షలను కష్టంగా కాకుండా ఇష్టంతో రాయాలని ఎవరు అధైర్య పడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ పరివార్ సంస్థ మేనేజర్ హరిబాబు, లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్,కళ్యాణ నాయక్,సామాజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా..

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 4

మండలంలోని బొమ్మకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈవో పిట్టల సంయుక్త, ప్రధానోపాధ్యాయులు గా బుద్ద శుబాంగిని, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించి అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు డి. సురేష్ మాట్లాడుతూ.. పరీక్షల వేళా విద్యార్థులు భయాన్ని వీడి పట్టుదలతో చదువుకోవాలన్నారు. పది లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, కె. సురేష్, రమేష్, భాస్కర్, రవీందర్, ఎల్లా గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిని సన్మానించిన రాచాల



**-దివంగత బీసీ ఎమ్మెల్యేలకు గౌరవం కల్పించడంపై హర్షం.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

దివంగత బీసీ ఎమ్మెల్యేలకు గొప్ప గౌరవం కల్పించడంపై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం వనపర్తిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ దివంగత బీసీ ఎమ్మెల్యేలు గుమ్మడం జయరాములు యాదవ్ పేరును యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణానికి, డాక్టర్ బాలకిష్టయ్య పేరును 500 పడకల హాస్పిటల్ నిర్మాణానికి పెడతామని స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే ప్రకటింపజేయటం సంతోషకరమన్నారు.

ఆ మహనీయుల పేర్లు వాడుకుని గెలిచిన ఏ నాయకుడు కూడా ఇలా ఆలోచించలేదని, బీసీల మనోభావాలు గౌరవించి, దివంగత బీసీ ఎమ్మెల్యేలకు గొప్ప గౌరవం కల్పించి, స్మరించుకునేటట్లు చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డికి బీసీల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి పట్టణ అధ్యక్షులు దేవర శివ, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, మనిగిల్ల శివ యాదవ్, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.